01_Layout 1 11/1/2024 12:53 AM Page 1




తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

# జిల్లా అనుబంధం

శుక్రవారం 01 నవంబర్ - 2024 | పేజీలు : 4













## ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- దేశంలో మొట్టమొదటిగా పుట్టిన సంఘం ఏఐటీయూసీ
- తెలంగాణ ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు.




**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31 :** ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర నగర్ లో ఏఐటియుసి జెండాను ఎగరవేయడం జరిగింద.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్య మండలి నల్గొండజిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగా రావు మాట్లాడుతూ దేశంలో కార్మికుల హక్కుల కోసం శ్రమజీవులకు అండగా మొట్టమొదటగా పుట్టిన సంఘం ఏఐటీయూసీ అని ఆయన అన్నారు. ఎంతోమంది అమరవీరుల పోరాట ఫలితంగా పనిగంటల విధానాన్ని తగ్గించాలని పనిభారం మోపవద్దని విరోచిత పోరాటాలు నడిపి పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల రక్తతర్పణంతో ఏర్పడిన సంఘం ఏఐటీయూసీ అని, ఈ సంఘం కార్మిక కర్షకుల శ్రమజీవుల హక్కుల సాధనలో ముందుండి ప్రభుత్వాలతో పోరాడి అనేక చట్టాలను సాధించి కార్మికులకు అందించిన ఘనత ఏఐటియుసి దేనని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, కార్మికులు నిత్యం వెట్టిచాకిరి చేస్తున్న వారికి శ్రమకు తగ్గ ఫలితం అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యావని దేశ సంపదను సృష్టించేది కార్మికులే కాబట్టి అలాంటి కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించకుండా కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ తో పాటు హెల్త్ కార్డులు ఉద్యోగ భద్రత కల్పించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఏఐటియుసి దేశ స్వాతంత్రం కోసం ప్రజా వ్యతిరేక విధానాల పైన అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర మరో సంఘానికి లేదని అలాంటి చరిత్ర గల సంఘం నేటికీ 104 సంవత్సరాలు పూర్తి చేసుకుని 105 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కార్మికులు పండగ వాతావరణాన్ని జరుపుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు అంజయ్య,ఆనంద్,దుర్గయ్య,గ్రామ పంచాయతీ కార్మికులు యాదయ్య,వెంకటమ్మ,నరసింహ్మ ,భారతమ్మ,మంజుల,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ సభ్యులుగా నియమితులైన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ వైద్యం శాంతారామ్

**తెలంగాణ శాసనసభ న్యూస్, స్టేట్ నెట్వర్క్ ఇంచార్జ్ వెంకటేష్ అక్టోబర్ 31 :** కలియుగ దైవం, దేవదేవుడు తిరుమల తిరుపతి (శ్రీ వెంకటేశ్వర స్వామి) దేవస్థానం సభ్యులుగా నియమితులైన నాయ్యి బ్రాహ్మణుల ముద్దుబిడ్డ వైద్యం శాంతారాం.( కుప్పం నియోజకవర్గం) నుండి నియమితులైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.స్వామి వారికి సేవ చేసే భాగ్యం రావడం మీ పూర్వజన్మ సుకృతం. అది మీరు నాయి బ్రాహ్మణులు కావడం మాకు గర్వకారణం. నాయి బ్రాహ్మణులకు సమాజంలో రాజకీయంగా ఎదగడానికి ఇది ఒక కారణం మిమ్మల్ని టీటీడీ సభ్యులుగా నియమించిన హైటెక్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చూపిన చొరవకు తెలంగాణ నాయి బ్రాహ్మణ సమాజము ధన్యవాదాలు తెలుపుతున్నది. వారి బాటలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇలాగే తెలంగాణలో ఉన్న దేవస్థానాలలో మన నాయి బ్రాహ్మణులకు



దేవస్థాన కమిటీ నెంబర్ లుగా బాధ్యతలు ఇవ్వాలని తెలంగాణ నాయి బ్రాహ్మణ సమాజము కోరుచున్నామని, ఎల్బీనగర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కల్ కార్యవర్గ సభ్యులు ఆమంచ అంజయ్య తెలిపారు.

## అంగరంగ వైభవంగా దర్గా వద్ద గంధస్వ కార్యక్రమం





**చండూర్ అక్టోబర్ 31 (శాసనసభ న్యూస్) :** బుధవారం రోజు రాత్రి చండూర్ పట్టణ కేంద్రంలో భవాని శంకర్ నగర్ లో దర్గా కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గంధస్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చండూర్ ఎస్.ఐ. వెంకన్న,కోడి. గిరిబాబు, దోటి. వెంకన్న, కోడి. శ్రీనివాసులు, భూతరాజు దశరథ, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్దన్, కల్లేట్ల మారయ్య, భవాని శంకర్ నగర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**చండూర్ అక్టోబర్ 31(శాసన సభ ) :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని చండూరు మండల ప్రజలందరికి బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు మాధగోని వెంకన్న గౌడ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నాన న్నారు.కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలు, సిరి సంపదలు, సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరారు ఈ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని అయన సూచించారు.



## బంగారం కోసం అమ్మమ్మను హత్య చేసిన మనవడు..



**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** కష్టపడి డబ్బు సంపాదించుకోవడం అంటే ఇష్టం ఉండదు.. డబ్బుల కోసం దొంగతనాలు, దోపిడీలు చేస్తుంటారు. అవసరమైతే సొంత వారిని అని చూడకుండ చంపేస్తారు. జల్సాలకు అలవాటు పడి దేనికైనా తెగించేస్తారు.చెడు వ్యసనాలకు బానిసైన ఓ యువకుడు.. అమ్మమ్మను హత్య చేసిన ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.సంగారెడ్డి జిల్లా నిజాంపేట (మం) ఖానాపూర్(బీ) గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ఒంటిపై ఉన్న బంగారు గుండ్ల కోసం అమ్మమ్మను హత్య చేశాడు మనవడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో డబ్బులు, మెడలోని బంగారు గుండ్ల కోసం అమ్మమ్మ దుర్గమ్మ(60)తో గొడవపడ్డాడు మనవడు మహేష్(26). ఈ క్రమంలో.. అమ్మమ్మ ప్రతిఘటించడంతో గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం బంగారు గుండ్లు తీసుకుని మనవడు మహేష్ పరార్ అయ్యాడు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మనిషే ఒక సాహిత్యం

మనిషి మనుగడే సాహిత్యం
కాలమొక శతకం
యవ్వనమొక ప్రబంధం
ఆస్వాదించే జీవితమే కవిత్వం

జీవితమనే గ్రాఫ్ కీ
యవ్వనం వివాహలే మధ్య బిందువులు
చావు పుట్టకలే సరళరేఖలు !
కాలం వక్ర రేఖ విధి ఈక్వేషన్
నిరూపణ అర్థం కాని సిద్ధాంతమే
కవిత్వం

ఎంత విన్నా విరగని విందు
ఎంత తాగిన తీరని దాహం
అనుభూతులోక్క ప్రామిసరి నోట్లు
కవిత్వమోక తీరని ఆకలిదప్పులు

చెట్టునడిగా ఫలమునిచ్చింది
రాత్రినడిగా ఉదయించింది
కాలాన్నినడిగా మృత్యవునిచ్చింది
మరి జీవితాన్ని అడిగా కవిత్వాన్ని
ఇచ్చింది.

డా.ఐ.చిదానందం

చరవాణి - 8801444335

# టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడుకు సత్కారం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31 :** టీటీడీ చైర్మన్ బి. ఆర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి సాయినాథుని శేశవస్త్రంతో సత్కరించి, అభినందనలు తెలిపిన చింతపల్లి షిర్డీసాయి సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ శ్రీ మంచికంటి ధనుంజయ దంపతులు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కి ఘన నివాళి



**చండూర్ అక్టోబర్ 31 (శాసనసభ న్యూస్) :** గురువారం రోజున చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అద్వర్యంలో శ్రీ స్వర్గీయ భారతరత్న మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ లు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్,నల్లగంటి మల్లేశ్, రామ్మూర్తి,భూతరాజు దశరథ,గండూరి జనార్ధన్,పన్నాల లింగయ్య,చొప్పరి రాజు ,చంద్రశేఖర్, అహ్మద్,మాస కృష్ణ,ఇరిగి వెంకటేశం,శ్రీను,గండూరి నర్సింహ,రావిరాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై బాణసంచా పేల్చడం నిషేధం




**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** దీపావళి పర్వదిన సందర్భంగా పబ్లిక్ రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా కాల్చడం నిషేధమని హైదరాబాద్ పోలీసులు వెల్లడించించారు. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే పేల్చాలని సూచించారు.ఆ తర్వాత పేల్చిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీ శబ్దంతో పీలే టపాసులను కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఈ నిబంధనలు గురువారం నుంచి వచ్చే నెల 2 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.

# హాస్టళ్ల డైట్ ఛార్జీలు భారీగా పెంపు.. అప్పుడు వైఎస్ఆర్.. ఇప్పుడు భట్టి విక్రమార్క

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** తెలంగాణ సర్కార్ విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. సంక్షేమ వసతి గృహాల్లో స్టూడెంట్లకు ప్రభుత్వం ఇచ్చే డైట్, కాస్మొటిక్ ఛార్జీలను భారీగా పెంచింది.రాష్ట్రంలోని అన్ని గురుకులాలు, శాఖలకు చెందిన అనుబంధ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు పెంచుతూ బుధవారం రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ప్రస్తుతం రూ.950గా ఉన్న డైట్ ఛార్జీలను రూ.1330కి పెంచారు. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు డైట్ ఛార్జీలను రూ.1,500 నుంచి రూ.2,100కు పెంచారు. దీంతో పాటు 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మొటిక్ ఛార్జీలను రూ.175కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. 8 నుంచి 10వ తరగతి వరకు కాస్మొటిక్ ఛార్జీలలను రూ.75 నుంచి రూ.275కి



పెంచారు. తెలంగాణలోని సంక్షేమ హాస్టళ్లలో 7,65,700 మంది విద్యార్థులు ఉన్నారు.ఏడాది కిందట ప్రజాప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజానా ఒట్టిపోయి ఉంది. ఇంకా చెప్పాలంటే ఖజనా లోటు రూ. 3 వేల కోట్లకు పైమాటే. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ప్రజలపై ఎక్కడా భారం వేయకుండా ఖజానాలో కాసుల వర్షం కురిసేలా చేస్తున్నారు. గ్యారంటీల అమలు ఒకవైపు.. సంక్షేమ, అభివృద్ధి మరోవైపుగా పరుగులు పెట్టిస్తున్నారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచారు. ఉమ్మడి రాష్ట్రంలో 2008లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డైట్ ఛార్జీలను పెంచింది. ఇన్నేళ్ల తరువాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే విద్యార్థులకు డైట్ ఛార్జీలను పెంచింది. రాష్ట్రంలోని 7,65,705 విద్యార్థులకు పెంచిన డైట్ ఛార్జీల వల్ల లబ్ధి చేకూరనుంది. పండుగ వేళ ఖజానాపై నెలకు రూ.300 కోట్లు భారం పడుతున్నా.. ఉద్యోగులకు 3.64 శాతం డీఏను ప్రభుత్వం ప్రకటించింది. గత పాలకులు ఇష్టారీతిన చేసిన అప్పులకు అసలు %-% వడ్డీనీ చెల్లిస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ.. అత్యంత క్రమశిక్షణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాసంలో చోరీ, కీలక పత్రాలు అపహరణ

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాసంలో చోరీ జరిగింది. ఆయన స్వస్థలం సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని ఇంట్లో చోరీ జరిగిందని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కోసిని గ్రామంలోని తన నివాసంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విలువైన పత్రాలను అపహరించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా ఆయన డీజీపీకి ఫిర్యాదు చేశారు.తెలంగాణలో దోపిడీ దొంగల పాలన నడుస్తుందని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బుధవారం సిర్పూర్-కాగజ్‌నగర్ కోసిని గ్రామంలోని తన ఇంట్లో దొంగలు పడ్డారని.. కొన్ని విలువైన డాక్యుమెంట్లు దోచుకుపోయారని తెలిపారు. దీని వెనుక ఉన్న కుట్ర కోణాన్ని కూడా శోధించాల్సిందిగా డీజీపీని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.కాగా, ఆర్ఎస్ ప్రవీణ్ ఎన్నికల సమయంలో ఈ నివాసాన్ని కొనుగోలు చేశారు. ప్రాంతంలో పర్యటించిన సమయంలో ఇక్కడే నివాసం ఉంటారు. అయితే, బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగులగొట్టి విలువైన పత్రాలు ఎత్తుకువెళ్లారు. సంఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా, తెలంగాణ ప్రజలకు దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.తెలంగాణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు. మీరందరు మీ కుటుంబాలతో హాయిగా గడపాలని కోరుకుంటున్నాను. అయి-ంతే...గత వారంలో మోకిల, తెలంగాణలో ఊహించని వేగంతో జరిగిన కొన్ని సంఘటనల





దృష్ట్యా, పండుగల సందర్భంగా ప్రజలు కింది జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోమని చెప్పడం నా బాధ్యత గా భావిస్తున్న:

1. మీ బంధుమిత్రులతో భోజనం(దావత్) చేసే ప్లాను ఉంటే ఇంటి ముందు బ్రీత్ అనలైజర్లను, డ్రగ్ టూల్ కిట్లను దగ్గర ఉంచుకుంటే మంచిది. నీళ్లు బాగా తాగండి. యూరిన్ సాంపిల్స్ అవసరం పడవచ్చు.
2. మీ మ్యారేజ్ సర్టిఫికెట్, వచ్చే దోస్తుల కుటుంబాలను కూడా మారేజ్ సర్టిఫికెట్, పిల్లల బర్త్ సర్టిఫికేట్లు పదిలంగా ఉన్నయో లేదో చూసుకోమని చెప్పండి. లేకపోతే కుటుంబాలను పురుషులు-మహిళలు అనే ప్రమాదముంది.
3. తాగ మని సలహా ఇవ్వను, కాని తాగాలనుకుంటే తప్పకుండా మీ మందు సీసాలకు బిల్లులు ఉండేట్టుగా చూసుకోండి. ఎక్సైజ్ చట్టం ప్రకారం ప్రతి వ్యక్తి దగ్గరా డ్యూటీ ఫ్రీ మద్యం రెండు లీటర్లు ఉండ వచ్చు. IMFL అయితే 4.5 లీటర్లు ఉండవచ్చు.
4. ప్రతి మందు పార్టీ కి పర్మిషన్ ఉండాలని మంత్రులు అంటున్నారు! కావున స్థానిక పోలీసు స్టేషన్/ఎక్సైజ్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వండి.
5. మీరంటే గిట్టని వాళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చి కుటుంబ సభ్యులు సరదాగా గడుపుతుంటే దాన్ని 'రేవ్' పార్టీ అనే ప్రమాదం ఉంది. పోలీసులు ఎక్సైజ్ అధికారులు,sniffer dogs, SOTలు 'ఒక గంటలోనే' మీ ఇంటికి వచ్చే అవకాశం ఉంది. అప్రమత్తంగా ఉండండి.
6. ఇంట్లో, ఇంటి చుట్టూ సీసీటీవీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో సరిచూసుకోండి. మీ టవర్ లొకేషన్స్ మీరే తెలుసుకోండి. లేదంటే మన హోం శాఖ సహాయ మంత్రి ఊరుకోరు.
7. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్ని 'బిగ్'యూట్యూబ్, మీడియా చానల్లు పండుగ భోజనాన్ని రేవ్ పార్టీ అని, మీ కుటుంబ సభ్యుల ఫోటోలతో తప్పుడు శీర్షికలతో వైరల్ చేసే ప్రమాదం ఉంది. వాళ్ల మీద పరువునష్టం దావా కు పైసలు రడీగా పెట్టుకోండి. వాళ్ల మీద యూట్యూబ్ కు రిపోర్ట్ కొట్టడం నేర్చుకోండి.
8. మీకు ఇంకా ఏమైనా డౌట్స్ ఉంటే మీ స్థానిక అధికార పార్టీ నాయకులను అడగండి. వాళ్ల దగ్గర చాలా విలువైన సమాచారం ఉంటది.
9. టపాకాయలు కాల్చేటప్పుడు చిన్న పిల్లల మీద దృష్టి పెట్టండి. చాలా గాయాలు వాళ్లకే అవుతుంటాయి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో స్వర్గీయ భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

## - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31 :** హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారతదేశపు మొదటి మహిళా ప్రధాని గరీబి హటావో, బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల పథకం వంటి గొప్ప పథకాలు అమలు చేసినటువంటి,భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు ఆరుట్ల గ్రామంలో అధ్యక్ష కార్యదర్శులు భాషయ్య, రమేష్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ హనుమంతు రెడ్డి,మాజీ ఎంపిటిసిలు కావలి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, మాజీ సర్పంచులు పాండారి నాథ్ గౌడ్ ,యాదయ్య మండల నాయకులు వెంకటేష్, మల్లేష్ ముదిరాజ్,చీమల జంగయ్య ,డైరెక్టర్ వెంకటేష్, గుడిమల్ల చంద్రయ్య , కావాలి బుగ్గరాములు,దాసు, లచ్చురామ్ నాయక్,మండల కో ఆప్షన్ సభ్యులు వాజిద్ భాయ్, ఎండి .సలాం, మాజీ వార్డు సభ్యులు సురేష్, వెంకటేష్ ,శివకుమార్ సీనియర్ నాయకులు కంబాలపల్లి బుగ్గ రాములు, బుట్టి కృష్ణ, సాతిరి ఎల్లేష్, వెదిరే రమణారెడ్డి, హనుమంత్ రెడ్డి,అంతటి రాజు, మారసురేష్, గాలబ్ భాయ్,అనిల్ రాజ్, మార లక్ష్మణ్, జంగ రెడ్డి, వస్పరి కుమార్, శశిపాల్ రెడ్డి, గిరి ప్రసాద్ ,భాస్కర్ ముదిరాజ్ ,ప్రభాకర్, జిలమోని శ్రీనివాస్, ప్రభాకర్ ముదిరాజ్,శ్రీను, జంగయ్య చారి ,శ్రీను,దర్శన్, చెరుకు నరసింహ, బాబు, నాగేష్,శ్రీను,లక్ష్మయ్య, బాలరాజ్, వెంకటేష్,జంగయ్య, రాజు, గోపాల్ , ప్రవీణ్, ఆర్ల శ్రీకాంత్, అశు,మోర సత్యం, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు,అశోక్ ముదిరాజ్, చీమర్ల గణేష్ ,లింగస్వామి, మధు, నవీన్ ,రాజేష్, నరేష్, కిషోర్, రాయుడు, చింటూ, వంశీ ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## రాజకీయాలు వదిలేద్దాం అనుకున్నా..! కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. **ASK KTR** కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులు చూసి రాజకీయాలు వదిలేద్దాం అనుకున్నానని కామెంట్స్ చేశారు. కానీ తెలంగాణ అభివృద్ధి కోసం రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. తనను తన కుటుంబాన్ని టార్గెట్ చేసిన రేవంత్ రెడ్డిని వదిలి పెట్టనని హెచ్చరించారు. మరోవైపు పార్టీ అధినేత కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారు.. ప్రతిరోజు తమకు దిశా నిర్దేశం చేస్తున్నారని పేర్కొన్నారు. 2025 నుంచి కేసీఆర్ విశ్వరూపం చూస్తారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌కు వెళ్లడం కన్నా.. తనకు తెలంగాణలో ఉండడమే ఇష్టమని తెలిపారు. ఇప్పుడున్న జీహెచ్ఎంసీ స్వరూపం ఎలా మారుతుందో తెలియదు.. జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో చెప్పలేమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ రాష్ట్రాన్ని నాశనం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. మూసీ పునరుజ్జీవనం దేశంలోనే అతిపెద్ద స్కాం.. హైడ్రా అనేది ఒక బ్లాక్ మెయిలింగ్ టూల్ అని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రాతో పేద, మధ్య తరగతి వాళ్ళ ఇళ్లు కూల్చుతున్నారని అన్నారు. కానీ పెద్దవాళ్ళ ఇళ్ల జోలికి రావట్లేదు.. ఇకపై పార్టీ బలోపేతం పై దృష్టి పెడతామని పేర్కొన్నారు. త్వరలో మహిళా, విద్యార్థి కమిటీలు వేస్తాము.. విలువలు లేని రాజకీయాలు మనం చేయలేము.. అవి ఎక్కువ కాలం ఉండవని కేటీఆర్ అన్నారు.

## పుష్ప సినిమా తరహాలో గంజాయి అక్రమ రవాణా.. 250 కేజీలు స్వాధీనం

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** పుష్ప సినిమా తరహాలో పోలీసులను పక్కదారి పట్టించేందుకు ఖతర్నాక్ ప్లాన్ వేశారు. ఆయిల్ ట్యాంకర్‌లో పెట్టి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారు. ఆయిల్ ట్యాంకర్ వాహనంలో మూడు గదులను ఏర్పాటు చేశారు. అందులో మధ్య భాగంలో గంజాయి ప్యాకెట్లు పెట్టి తరలిస్తున్నారు. ఏపీ నుంచి మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు యధేచ్ఛగా గంజాయి అక్రమ రవాణా చేశారు. పోలీసులను బురిడీ కొట్టిస్తూ పుష్ప సినిమా తరహాలో గంజాయిని తరలిస్తున్న ముఠాను కొమురం భీం జిల్లా వాంకిడి పోలీసులు



పట్టుకున్నారు. రాష్ట్ర సరిహద్దు దాటే క్రమంలో పోలీసులు చాకచక్యంగా దొరకబట్టారు. ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా ఎస్పీకి సమాచారం వచ్చింది. దీంతో.. చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ట్యాంకర్‌లో ఉన్న సుమారు 250 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి ఎక్కడి నుంచి ఎక్కడికి సరఫరా అవుతుంది.. దీనికి వెనుకున్న పాత్రధారులు సూత్రధారులు ఎవరనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. అనుమానం రాకుండా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారన్నా.. పక్కా సమాచారంతో పోలీసులు గంజాయిని పట్టుకున్నారు.

## ఇందిరా గాంధీ, వల్లభాయ్ పటేల్ కు నివాళులు అర్పించిన సీఎం..

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ కు సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి కాగా.. ఇదే రోజు వల్లభాయ్ పటేల్ జయంతి. నెక్లెస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి ఇందిరా గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని మంత్రి పొన్నం గుర్తు చేశారు. అనేక



సంస్కరణలను తీసుకొచ్చిన గొప్ప రాజకీయ నాయకురాలుగా ఇందిరా గాంధీ పేరు పొందారని వివరించారు. ఆమెను నేటి యువత, మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఆమె పర్యటించి.. ప్రతి గ్రామంలో ఆమె తిరిగారని గుర్తు చేశారు. భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రపంచంలోనే ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరొందారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. దేశం సురక్షితంగా ఉండాలని ఉగ్రవాదుల తూటాలకి బలయ్యారని గుర్తు చేశారు. వల్లభాయ్ పటేల్, నెహ్రూ మంచి స్నేహితులున్నారు. బడుగు బలహీన వర్గాలకి అండగా ఉన్న వ్యక్తి ఇందిరాగాంధీ అని వీహెచ్ తెలిపారు. దేశానికి సేవ చేయడంలో భాగంగా ఉగ్రవాదుల చేతిలో చనిపోయారని గుర్తు చేశారు. దేశ ఐక్యత కోసం ఇందిరాగాంధీ ప్రాణాలు అర్పించారని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం బీజేపీ నేతలకి గుర్తు లేదా అని నిలదీశారు.